


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 07-11-2023 సంపుటి : 06 సంచిక : 62 పేజీలు : 8 వెల : రూ 3-00

## 'జరిగిన మంచిని లెక్కలతో సహా ఇంటింటికి చెప్పాలి'



గుంటూరు: గత నాలుగేళ్లలో రాష్ట్రంలో చోటు చేసుకున్న విప్లవాత్మక మార్పుల్ని ప్రజలకు వివరించడంతో పాటు అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వాళ్ల విషయంలో వీలైనంత త్వరగా చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. నవంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభం కాబోయే 'వై ఏపీ నీడ్స్ జగన్'పై అధికారులతో సోమవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారాయన. ఈ సమీక్షలో ప్రభుత్వం చేసిన మేలు గురించి ప్రధానంగా ప్రచారం చేయాలని అధికారుల్ని, సీఎం జగన్ ఆదేశించారు. సీఎం జగన్ మాట్లాడుతూ.. "గ్రామాల వారీగా ఎంత డీబీటీ ఇచ్చాం, ఎంతమంది ఎలా లబ్ధి జరిగింది అనే దానిపై ప్రతి ఒక్కరికీ వివరాలు అందించాలి. గ్రామాల వారీగా ఏయే పథకాల ద్వారా లబ్ధిపొందారో చెప్పాలి. గ్రామాలవారీగా ఎంత మంచి జరిగిందో చెప్పాలి. ఒకవేళ అర్హులకు ఏమైనా అందకపోతే వారికి అందించేలా చర్యలు తీసుకోవాలి"....స్కూళ్లలో నాడు- నేడు ద్వారా వచ్చిన మార్పులు చెప్పాలి. ఆర్బీకేల్లాంటి వ్యవస్థతోపాటు, వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులు గురించి చెప్పాలి. పారదర్శకత ఏరకంగా పాటిస్తున్నామో వివరించాలి. సోషల్ ఆడిట్ ద్వారా నాణ్యంగా అందుతున్న సేవల్ని వివరించాలి. దిశ యాప్ ద్వారా అందుతున్న సేవలు తదితర అంశాలన్నింటిపైనా చెప్పాలి. మొత్తంగా గత నాలుగున్నరేళ్లలో ఈ పాలనలో వచ్చిన విప్లవాత్మక మార్పులు గురించి వారికి తెలియజేయాలి" అని అన్నారు. ఆర్థిక ప్రగతిలో గతంలో ఎలా ఉండేవాళ్లం? ఇప్పుడు ఎలా ఉన్నాం? అనే అంశాలపై మరీ ప్రజలకు వివరాలను తెలియజేయండి. డీబీటీ, నాన్‌డీబీటీ, గ్రామంలో లబ్ధిదారుల గురించి పూర్తి అవగాహన కల్పించండి. జరిగిన మంచిపై ఆధారాలు చూపించండి. మరీ ముఖ్యంగా.. ఈ ప్రభుత్వంలో వచ్చిన మార్పుల్ని వివరించండి. సంక్షేమ పథకాల అవగాహన కల్పించడంతో పాటు ఆ పథకాలను ఏరకంగా వాడుకోవాలనేది తెలియజేయండి. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల్లో కూడా బోర్డులు పెట్టి.. ఏయే పథకంద్వారా ఎంతమందికి లబ్ధి పొందిదన్నదీ ఆ బోర్డుల ద్వారా వివరించండి. డీబీటీఎంత? నాన్ డీబీటీ ఎంతో వివరాల్ని పొందుపరచండి. నాడు – నేడు ద్వారా చేసిన ఖర్చు.. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్స్ కోసం ఎంత ఖర్చు చేశామో తెలియజేయండి. అలాగే గడపగడపకూ మన ప్రభుత్వం ద్వారా గుర్తించిన ప్రాధాన్యతా కార్యక్రమాలకోసం చేసిన ఖర్చును వివరించండి. ఇక అర్బన్ ఏరియాలో కూడా సచివాలయం ద్వారానే ఈ కార్యక్రమం నిర్వహించాలని అధికారులతో సీఎం జగన్ అన్నారు. "గతానికి భిన్నంగా పరిస్థితులు ఎలా మెరుగుపడ్డాయి?. ఎంత మంచి జరిగింది? అనేదాన్ని ప్రతి ఇంటికీ తీసుకుని పోవాలి. ఏది ఏమైనా నవంబర్ 9న ఈ కార్యక్రమం మొదలు కావాలి"అనిఅధికారులతోసీఎం జగన్ స్పష్టం చేశారు. గత నాలుగున్నరేళ్లలో ప్రజలకుజరిగిన మంచిని, రాష్ట్ర అభివృద్ధిని చూపిస్తూ మరోసారి అధికారం కైవసం చేసుకునే దిశగా సీఎం జగన్ నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వినూత్న రీతిలో ప్రచారంతో దూసుకెళ్లాలని భావిస్తోంది.

## నేడు కర్నూలు లో కాంగ్రెస్ పార్టీ రైతు గర్జన

### ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి



విభారె న్యూస్ కర్నూలు మా ప్రతినిధి నవంబర్ 06-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రిమోట్ కంట్రోల్ తో నడుపుతున్నాడని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా షేక్ మస్తాన్ వలి పేర్కొన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రైతుగర్జనఒకపెద్ద కార్యక్రమంలో మంగళవారంరోజుజరుగుచున్నది. ఈ కార్యక్రమమునకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగిడుగు రుద్రరాజుసిడబ్ల్యుసి సభ్యులు ఎన్‌రఘువీరా రెడ్డి పాల్గొంటారని తెలిపారు. కరువుపరిస్థితుల మీదరాష్ట్రంనందలిఅనేక జిల్లాలయందు పర్యటించడం జరిగిందని అన్నారుపొలాల్లో ఉన్న రైతులను కలవడం జరిగినదని ఎక్కడ చూసినా రైతుల బాధలు వర్ణనాతీతమని రైతుల ఆత్మహత్యలు గురించి రైతులు ప్రస్తావించారని ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం ఏమిటంటే అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు గానీ కేవలం జైలు బెయిలు గురించి పోటీపడుతున్నారు తప్ప రైతాంగం వ్యవసాయ రంగం ఏమిటి ఈ రాష్ట్ర ప్రజల యొక్క సామాజిక ఆర్థిక పరిస్థితులు ఏమిటి అని యువతకు ఉద్యోగ అవకాశాలు గాని మహిళా సాధికారత మీద ఆలోచన లేదని కేవలం స్వార్థపూరిత రాజకీయాలు మాత్రమే అని ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారు తప్ప ప్రజల శ్రేయస్సు కోరడం లేదని దేశానికి వెన్నెముకగా ఉన్న వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని దాదాపుగా ఏదైనా కూడా కృష్ణా జలాల పైన మనకు 511 టిఎంసిల నీరు రావలసి ఉంటే తెలంగాణకు 200 టీఎంసీలు నీరు రావలసి ఉంటే ప్రధాని నరేంద్ర మోడీ గారు కేంద్ర జల సంఘం ద్వారా ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేశారని నీటి విషయంలో జగన్మోహన్ రెడ్డి గానిచంద్రబాబునాయుడు గానిస్పందించడంలేదని కాంగ్రెస్ హయాంలో ఉచిత విద్యుత్ ఇచ్చామని నేడు అది ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నారని అది అరకొరగా ఇస్తున్నారని బోర్లు ఎండిపోతున్నాయని పంటలు ఎండిపోతున్నాయని దాదాపు 680 మండలాలు ఉన్న ఈ రాష్ట్రంలో కంటి తుడుపుగా ప్రజలను పక్కదారి పట్టించడానికి కేవలం 103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం విడ్డూరమని కౌలు రైతులు బ్యాంకులో అప్పులు తీర్చలేక అవస్థలు పడుతున్నారని పంటలు పండడం లేదని 30% వరకే వర్షాభావంతో ఉన్నాయని ప్రభుత్వాలు ఆదుకోవడం లేదని ఈ విషయాలపై కాంగ్రెస్ పార్టీ రైతులను వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని మంగళవారం కర్నూలు నంద్యాల జిల్లాల సంయుక్తంగా ఒక భారీ కార్యక్రమాన్ని రైతు గర్జన పేరుతో ఏర్పాటు చేశామని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కనువిప్పు కలగాలని ప్రధాని నరేంద్ర మోడీ గారు ఆంధ్ర రాష్ట్రాన్ని రిమోట్ కంట్రోల్ తో నడుపుతున్నారని రాష్ట్రానికి ఆర్థికంగా ఎలాంటి సహాయం చేయడం లేదని వీటన్నింటిని అధిగమించడం కోసం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు నడిబొడ్డున అంబేద్కర్ భవన్ నుండి కలెక్టరేట్ వరకు రైతు గర్జన పేరుతో కరువుకు వ్యతిరేకంగా రైతులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున రైతు గర్జన పేరుతో నిరసన కార్యక్ర మం చేపడుతుందని ఈ కార్యక్రమంలో రైతు సోదరులు ప్రజలు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయవలెనని మస్తాన్‌వలి తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన గాడితప్పిందనిఎదిరించే గొంతులనునొక్కి పెడుతున్నారని దేశాన్ని కానీ రాష్ట్రాన్ని గాని పాలించేశక్తి ఒక కాంగ్రెస్ పార్టీకి ఉందనిబాబురావుతెలియ జేశా రు. రాష్ట్రకాంగ్రెస్‌ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్య దర్శి దామోదరం రాధాకృష్ణ నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ పత్తికొండ ఇన్చార్జి బి క్రాంతి నాయుడు సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు కాజా హుస్సేన్ డిసిసి కార్యదర్శులు మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కాద్రి పాషా నగర మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌వసీంతదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం

తాడేపల్లి : విజయవాడ బస్టాండ్‌లో జరిగిన బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఉదయం ముఖ్య మంత్రికి ప్రమాద ఘటనపై వివరాలను అధికారులు అందించారు. ఆర్టీబస్సు ప్రమాదవశాత్తూ ఫ్లాట్‌ఫాంమీదకు దూసుకుపోవడంతో ఈ ఘటన చోటుచేసుకుందని వివరించారు. ప్రమాదానికి దారితీసిన కారణాలపై విచారణ చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు వెంటనే పరిహారం అందించాలని, గాయ పడ్డవారికి మెరుగైన చికిత్స అందించాలని సీఎం ఆదేశాలు జారీచే శారు.



## పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించండి

### జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 06 – ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటనరీ హాలులో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనపై ఈఆర్వో, ఏఈఆర్వోలు, అన్ని మండలాల తాసిల్దారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్వో, ఏఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ఈఆర్వో, ఏఈఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. పాణ్యం నియోజకవర్గం నంద్యాల జిల్లా నుండే ఎన్నికల ప్రక్రియ నిర్వహణ చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించిందని ఈ మేరకు సంబంధిత అధికారులు పూర్తిస్థాయి దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఒకే ఇంటిలో పది ఓట్లకు మించి ఓటర్లు ఉన్నట్లయితే మరోసారి రీ వెరిఫికేషన్ చేయాలని కలెక్టర్ సూచించారు. జంక్ క్యారెక్టర్స్ ఉన్న లోపాలు, చిరునామాలో మార్పులు, ఫోటో మిస్ మ్యాచింగ్ తదితర లోపాలు లేకుండా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణకు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక పోలింగ్ స్టేషన్ లో 2 శాతం ఓట్ల తొలగింపులు, 4 శాతం ఓట్ల చేర్పులు ఉంటే ఈఆర్ఓలు నిశితంగా పరిశీలించి ఇందుకు సంబంధించిన కారణాలను రికార్డులలో నమోదు చేయాలన్నారు.

## బస్సు ప్రమాదం చాలా ఆందోళనకు గురిచేసింది : పురందేశ్వరి



విజయవాడ,నవంబరు6 :రాష్ట్రంలోనే అతిపెద్ద బస్టాండ్‌లో బస్సు ప్రమాదం ఆందోళనకు గురి చేసిందని ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి అన్నారు. సోమవారం విజయవాడలో జరిగిన బస్సు ప్రమాదంపై మీడియాతో మాట్లాడుతూ ఈ బస్టాండ్‌కు నిత్యం వేలాది మంది ప్రయాణం నిమిత్తం ప్రయాణికులు వస్తుంటారన్నారు. అటువంటి బస్టాండ్‌లో ఈ తరహా సంఘటన చోటు చేసుకోవడం ముగ్గురు మృతి చెందడం బాధాకరమన్నారు. జరిగిన సంఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రజా సంకల్పయాత్రకు ఆరేళ్లు పూర్తి.!

- ఆరంభం ఒక్కడి అడుగుతోనే కానీ..!!
- ముగింపు 3 కోట్ల మంది ఆంధ్రుల అడుగులతో..!!
- చరిత్ర తిరగ రాయడానికి పునాది పడిన రోజు..!!
- ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి నేటితో 6 ఏళ్లు పూర్తి..!!



ఎమ్మిగనూరు నవంబర్ 06 విభారె న్యూస్. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రారంభించి నేటితో ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ నందు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి గజామల వేసి నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి నివాళులు అర్పించారు. జగనన్న పాదయాత్రని ప్రజలందరికీ గుర్తుచేస్తూ ప్రజల మధ్యన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర పూర్తి చేసి 6 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కార్యకర్తలు, నాయకులు ,అభిమానులు మధ్య కోలాహలంగా కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల నాయకులు, పట్టణ అధ్యక్షులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్ లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా విజ్ఞప్తులకు తక్షణ పరిష్కారం చూపండి

### జాయింట్ కలెక్టర్ టి.రాహూల్ కుమార్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 06–స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన విజ్ఞప్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డితో పాటు డిఆర్ఓ పుల్లయ్య ఇతర జిల్లాధికారులు జిల్లాలోని వివిధ నలమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన విజ్ఞతలపై ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో సమస్యలను పరిష్కరించాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు. స్పందన సమస్యలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి ఫిర్యాదుదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. పరిష్కరించదగ్గ సమస్యలను ఏ మాత్రం జాప్యం చేయకుండా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరిష్కారం కాని సమస్యలకు సవివరమైన కారణాలు తెలుపుతూ ఎండార్స్మెంట్ ఇచ్చి విశదీకరించాలన్నారు. జగనన్నకు చెబుదాం – స్పందన ఈకేవైసీ పై శాఖల వారీగా వారం వారం సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 193 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# సంపాదకీయం

మంగళవారం 07-11-2023

## ఢిల్లీలో విష వాయువులు

మూడు రోజులుగా ఢిల్లీ కాలుష్యం అక్కడి ప్రజల్ని సతమతం చేస్తోంది. బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. వాయుకాలుష్యం రోజు రోజుకూ విజ?ంభిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ, ఎన్సీఆర్ ప్రాంతాల్లో విషపూరితమైన గాలి ఆస్తమా, శ్వాసకోశ రోగులకు టెన్షన్‌ను పెంచింది. దీపావళికి ముందే ఢిల్లీలో కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. న్యూఢిల్లీలోని అశోక్ విహార్ ప్రాంతంలో తెల్లవారుజామున 1 గంటలకు గాలి నాణ్యత సూచిక (ఏఖఐ) స్థాయి 999 వద్ద నమోదైంది. ఇతర ప్రాంతాలలో కూడా కాలుష్యం కారణంగా పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకారం ప్రస్తుతం వర్షాలు కురిసే అవకాశం లేదు. కాలుష్యం నుండి ఉపశమనం పొందే ఆశ లేదు. పర్యావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాలుష్యాన్ని ఎదుర్కోవటానికి ప్రభుత్వ చర్యలు సరిపోవు. ఢిల్లీ, నోయిడా, గ్రేటర్ నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్ సహా ఔఅఖీ లోని అన్ని ప్రాంతాలలో ఉదయం పూట ఆకాశంలో పొగమంచు ఉంది. దీని కారణంగా రోడ్లపై విజిబిలిటీ చాలా తక్కువగా ఉంటుంది. అదే సమయంలో ప్రజలు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. రానున్న కొద్ది రోజుల్లో ఢిల్లీ–ఎన్సీఆర్‌లో కాలుష్య పరిస్థితి చాలా భయంకరంగా మారవచ్చు. ప్రభుత్వం పరిస్థితిని అత్యవసర పరిస్థితిగా పరిగణించి తక్షణమే చర్యలు తీసుకోవాలి. గడిచిన 10–15 రోజులుగా అధిక ప్రభావం చూపుతున్నప్పటికీ ఈ రెండు, మూడు రోజుల్లో దీని పరిస్థితి మునుపటి కంటే భిన్నంగా మారింది. మన్నటి వరకూ 300 నుంచి 400 మధ్య ఉన్న వాయునాణ్యత సూచీ ఏకంగా 600 నుంచి 700 పెరిగిపోయింది. దీంతో అప్రమత్తమైన ఢిల్లీ ఆమ్ ఆద్మీ పార్టీ నేత, విద్యాశాఖ మంత్రి అతిషా స్కూళ్లకు సెలవులు ప్రకటించాలని నిర్ణయించారు. నవంబర్ 10వ తేదీ నుంచి ఈ రూల్ అమలు కానుంది. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకూ విద్యార్థులు ఆన్లైన్‌లోనే పాఠాలు వినాలని సూచించారు. ఇందుకు అనుగుణంగా అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం గాలిలోని విషవాయువుల శాతం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన ప్రమాణాల కంటే అధికంగా నమోదైనట్లు తెలుస్తోంది. ఆదివారం ఏక్యూఐ 401 కాగా శనివారం జహంగీర్‌పురిలో 702కు చేరింది. అలాగే సోనియా విహార్‌లో 618కి పడిపోయినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ గాలిని పీల్చడంతోపాటూ తిరగడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉంది. శ్వాసకోశ సంబంధమైన సమస్యలతో పాటూ చర్మ సంబంధమైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నట్లు వైద్య నిపుణుల అంచనా వేస్తున్నారు. ఢిల్లీతో పాటూ ఎన్సీఆర్ ప్రాంతాన్ని పొల్యూషన్ జోన్ గా ప్రకటించారు. రానున్న రోజుల్లో దీపావళి పండుగ నేపథ్యంలో బాణాసంచా కాల్చితే పరిస్థితి మరింత తీవ్రతరం అయ్యే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అందుకే ఎవరూ టపాసులు కాల్చకూడదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంది. ఒకవేళ ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి క్రాకర్స్ కాల్చితే పరిస్థితి నియంత్రణలోకి వచ్చే అవకాశం లేదని ముందుగానే హెచ్చరిస్తున్నారు. పైగా అధికారులు కాలు బయటపెట్టకండి అంటూ హెచ్చరిస్తున్నారు. అత్యవసరమై వచ్చినా ఆ కలుషిత గాలిని పీల్చలేక అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలోనే వైద్యులు మరింత హెచ్చరిస్తున్నారు. ఢిల్లీలో ఏఖఐ 413కి పడిపోయిందని, ఈ గాలి పీల్చితే అనేక రోగాలు చుట్టు ముడతాయని చెబుతున్నారు. సీనియర్ వైద్యుల మాటల్లో చెప్పాలంటే...25–30 సిగరెట్లు వరస పెట్టి తాగితే బాడీ ఎంత డ్యామేజ్ అవుతుందో...ఢిల్లీలో గాలి పీల్చితే శరీరం అంత పాడవుతుంది. అంతే కాదు. ప్రస్తుతం తల్లి కడుపులో ఉన్న బిడ్డకి కూడా ఈ గాలితో ప్రమాదమే అంటున్నారు. ఆ చిన్నారులపై ఈ కాలుష్యం ఎంత ప్రభావం చూపిస్తుందో వివరిస్తున్నారు. "కడుపులో ఉన్న బిడ్డ దగ్గర నుంచి వృద్ధుల వరకూ అందరూ ఈ కాలుష్యం వల్ల సమస్యలు ఎదుర్కోక తప్పదు. ఇంకా పుట్టని బిడ్డపైనా ప్రభావం పడుతుందంటే నమ్మడానికి కాస్త వింతగానే అనిపిస్తుండొచ్చు. కానీ అది నిజం. తల్లి ఊపిరి పీల్చుకున్నప్పుడు ఆ గాలి అంతా ఆమె ఊపిరితిత్తుల్లోకి వెళ్తుంది. అక్కడి నుంచి నేరుగా రక్తంలో కలుస్తుంది. అక్కడి నుంచి పిండానికి చేరుకుంటుంది. అంటే అది నేరుగా బిడ్డపై ప్రభావం చూపుతుంది. ఇలాంటి గాలి పీల్చడం వల్ల నెలలు నిండక ముందే ప్రసవం అవుతుంది. ఆ చిన్నారులకూ అనారోగ్య సమస్యలు మొదలవుతాయి. ఆ తరవాత కూడా ఎన్నో సమస్యలు వస్తాయి"అప్పుడే పుట్టిన చిన్నారులకూ ఇబ్బందులు తప్పవని చెబుతున్నారు వైద్యులు. పుట్టీ పుట్టగానే ఇంత కలుషితమైన గాలిని పీల్చుకుంటే ఎలా ఉంటుందో ఊహించడం కూడా కష్టమే అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "అప్పుడే పుట్టిన చిన్నారి ఇంత కలుషితమైన గాలి పీల్చుకుంటే ఎంత ప్రమాదకరమో ఊహించవచ్చు. ఆ చిన్నారుల శరీర భాగాల్ని ఆ గాలి దారుణంగా డ్యామేజ్ చేస్తుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది"ఈ కాలుష్యం కారణంగా ఉన్నట్టుండి ఎయిర్ ప్యూరిఫైర్స్, మాస్క్‌లకు డిమాండ్ పెరిగిపోయిందని వ్యాపారులు చెబుతున్నారు. మాస్క్‌లు కొనేందుకు వచ్చిన కస్టమర్స్‌తో మెడికల్ షాప్‌లు కిటకిటలాడుతున్నాయి. అటు ఎయిర్ ప్యూరిఫైర్స్ షాప్‌లపైనా ప్రజలు ఎగబడుతున్నారు. ఔ95 మాస్క్‌లకూ డిమాండ్ అమాంతం పెరిగింది. కాలుష్యం నుంచి తమను తాము కాపాడుకునేందుకు అంతా వీటిని ధరిస్తున్నారు.

## వైకాపా బస్సు యాత్ర ఎవరికోసం.. ఎందుకోసంపార్టీలు పక్కనపెట్టి ఇండిపెండెంట్గా పోటీ చేసేందుకు నేను సిద్ధం, మీరు సిద్ధమా

### మాజీ మంత్రి భూమా అఖిలప్రియ




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 06 విభారె న్యూస్ :- బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై వైకాపా కపట ప్రేమ చూపిస్తూ బస్సు యాత్రల పేరిట వారిని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నదని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విమర్శించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ బస్సు యాత్ర ముఖ్యమంత్రి తిరుగుతారని మొదట చెప్పారని, ఇప్పుడు బస్సు యాత్ర మంత్రులతో ఎందుకు చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితులపై ఏవిధంగా దాడులు జరుగుతున్నాయో ప్రజలు గమనిస్తున్నారన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని జగనన్న విదేశీ విద్యగా మార్చారని, అంబేద్కర్ వంటి మహనీయుడు పేరును తొలగించడం దళితుల మనోభావాలను దెబ్బతీసే చర్య అన్నారు. మైనార్టీలకు అన్యాయం చేయడంలో వైకాపా ప్రభుత్వం ముందుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం మైనారిటీ ఆడపిల్లలకు దుల్హన్ పథకం కింద వివాహాలు చేసే వారని ఆ వివాహాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసేదని, మరి వైసిపి ప్రభుత్వం మైనార్టీలకు దుల్హన్ పథకము ఎందుకు ఇవ్వలేకపోతుందో సమాధానం చెప్పాలన్నారు. రంజాన్ తోఫాను తొలగించారన్నారు. బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు జన సమీకరణపై పెట్టే దృష్టి అభివృద్ధిపై పెడితే ప్రజలకు లాభం చేకూరుతుందన్నారు. రైతుల సమస్యలపై తాను స్పందిస్తే తనపై జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి తనపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు కెసి కాలువ వెంట తిరిగి రైతులకు నీళ్లు అందించామని, ఇప్పుడు మీరు ఎందుకు చేయలేకపోతున్నారని అఖిలప్రియ అన్నారు. కేసీ నీటిని చాగలమర్రి మండలం నేలంపాడు వరకు తీసుకుని వచ్చి రైతులకు మేలు చేయకుండా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు రాజకీయాల్లో తీరిక లేకుండా ఉన్నారన్నారు. మా మీద ఢీ కొట్టడానికే మీకు అర్హత ఉండాలని జగన్మోహన్ రెడ్డి మీకు పదవులు ఇచ్చారని మీరు ఏదో చేస్తారని కాదు అది తెలుసుకోవాలని భూమా అఖిలప్రియ అన్నారు. మా తల్లి భూమా శోభనాగిరెడ్డి చనిపోయిన కూడా 18000 ఓట్ల మెజారిటీతో ప్రజలు తీర్పునిచ్చారని, పార్టీని పక్కనపెట్టి ఇండిపెండెంట్గా పోటీ చేయడానికి నేను సిద్ధమని ఇందుకు మీరు పోటీ చేయడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాగాంజనేయులు, భాస్కర్, జానా సత్యం పాల్గొన్నారు

## స్పందన లో వచ్చిన 89 ఫిర్యాదులను విచారణ చేపట్టి న్యాయం చేస్తాం.



కర్నూలు జిల్లా ప్రతినిధి నవంబర్ 06 విభారె న్యూస్. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 89 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ... 1) హైదరాబాద్ టెక్ మహేంద్ర మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని కర్నూలు అమ్మ హాస్పిటల్ దగ్గర ఆయేషా సాఫ్ట్ వేర్ సోల్యూషన్స్ నిర్వహిస్తున్న మహబూబ్ భాషా మొత్తం 15 మంది(ఒక్కొక్కరి) నుండి రూ. 50 వేలు, 60 వేలు తీసుకోని మోసం చేశాడని కర్నూలు సి.క్యాంపుకు చెందిన లక్ష్మీనారాయణ రెడ్డి ఫిర్యాదు చేశారు. 2) కొనుగోలు చేసిన నా ఎకర పొలానికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పిస్తామని కర్నూలు శరీన్ నగర్ కు చెందిన శేషఫణి గౌడ్, కేశవ్ లు ఇద్దరు కలిసి రూ. 5 లక్షలు తీసుకొని మోసం చేశారని సల్కాపురం గ్రామానికి చెందిన డి. ప్రసాద్ ఫిర్యాదు చేశారు. 3) ఆన్ లైన్ లో 13 ప్రీ పే టాస్క్ లు చూపించి పూర్తి చేస్తే బోనస్ రూపంలో ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికంటే డబ్బులు ఎక్కువగా ఇస్తామని రూ. 10 వేలు, 12 వేలు, 3 లక్షలు, 4 లక్షలు ఈ విధంగా ఇన్వెస్ట్ మెంట్ చేయిస్తూ ఆశ కలిగించి గుర్తు తెలియని సైబర్ నేరగాళ్ళు మోసం చేశారని కర్నూలు, గురురాఘవేంద్ర నగర్ కు చెందిన కె. రాజేంద్ర రావు ఫిర్యాదు చేశారు. 4) కర్నూలు, పాత బస్టాండ్ లో ఉన్న నా షాపు ను బాడిగ కు తీసుకున్ననాగేంద్రుడు అతని కుమారుడి పై అక్రమంగా రిజిష్టర్ చేయించి మోసం చేశాడని కర్నూలు కు చెందిన గురునాథ్ ఫిర్యాదు చేశారు. 5)మా పట్టా పొలంలో దారి ఇవ్వాలని కొందరి వ్యక్తులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని దేవనకొండ కు చెందిన సరస్వతమ్మ ఫిర్యాదు చేశారు. 6)అప్పు తీసుకున్న వ్యక్తి కి తిరిగి రూ. 3 లక్షలు ఇచ్చాను. అప్పు తీర్చినాకూడా అతని దగ్గర ఉంచుకున్నచెక్కు, ఇంటి పత్రాలు, ప్రామిసరీ నోట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు, బి. తాండ్రపాడు కు చెందిన మహేశ్వరుడు ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితు లకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్ హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐలు పాల్గొన్నారు

## బిజెపి రాష్ట్ర రథసారథి పురందేశ్వరి 8న రాక...



కర్నూలు నవంబర్ 06 విభారె న్యూస్. కర్నూలు జిల్లా బిజెపి రాష్ట్ర రథసారథి దగ్గుపాటి పురందేశ్వరి 8 వ తేదీ బుధవారం నాడు కోడుమూరు నగరంలో వాసవి కళ్యాణ మండపం నందు బూతు స్వశక్తి కిరణ్ అభియాన్ బూతుస్థాయిలో పని విభజన కార్యకర్తలు పోలింగ్ బూత్ అధ్యక్షులు శక్తికేంద్ర ప్రముఖులు ఈకార్యక్రమంలో పాల్గొనున్నారు రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి సెంట్రల్ కమ్యూనికేషన్ మినిస్టర్ శ్రీచౌహాన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బిత్రశివనారాయణ కర్నూలు జిల్లా ఇన్చార్జిలు అంకాల్ రెడ్డి కర్నూలు జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ పరివేక్షణలో కోడుమూరు అసెంబ్లీలో రాష్ట్ర కర్నూలు జిల్లా స్థాయి కార్యకర్తల నాయకులు సమావేశం జరుగుతున్నది కావున పైపై బాధ్యతలు గల ప్రతిఒక్కరు ఈకార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతూ వాసవి కళ్యాణమండపాన్ని సందర్శించిన వారిలో చంద్రమౌళి మురళినాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శులు కోటియాదవ్ మల్లేష్ నాయుడు ఉపేంద్రకుమార్ నరసింహులు బెస్తచిన్నఈరన్న కోడుమూరు అసెంబ్లీలో నాయకులు వేల్పులగోపాల్ విఠల్ కిరణ్ నటరాజ్ అశోక్ షణ్ముఖఆచారి ధనుంజయ సిబిభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రజా సంకల్ప యాత్రకి నేటితో ఆరేళ్లు :ఎమ్మెల్సీ ఇసాక్ బాష



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 06- జగనన్న ప్రజా యాత్ర ఆరెళ్ల పూర్తి అయిన సందర్భంగా సోమవారం పట్టణంలో ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి కార్యాలయంలో గౌరవ ఎమ్మెల్సీ ఇసాక్ బాషా ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ .2017 నవంబరు 6న ఇడుపులపాయలో తొలి అడుగు వేసిన జగనన్న 341 రోజుల పాటు ఎన్నో క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కొని ఏకంగా 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. 2019, జనవరి 9న ఇచ్ఛాపురంలో ఈ యాత్ర ముగిసింది. జగనన్న సంకల్పానికి మెచ్చిన జనం దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగనిరీతిలో 2019 ఎన్నికల్లో గెలిపించారు. మళ్లీ జగనన్న 2024 లో ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకంపై చెంచులకు అవగాహన



ఐటీడీఏ అధికారులను సన్మానిస్తున్న వైసిపి నాయకుడు సవరం నాగ ముని.

ఆళ్ళగడ్డ ప్రతినిధి నవంబర్ 06 విభారె న్యూస్:- పండ్ల తోటల పెంపకంపైచెంచులకుఅవగాహన కార్యక్రమాన్ని ఐటిడిఏ ప్రోగ్రాం ఆఫీసర్ రవీంద్రనాథ్ రెడ్డి నిర్వహించారు. సోమవారం మండలంలోని హరిన గరం గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ పథకం కింద చెంచులు స్వయంగా తమ పొలాలలో మామిడి చెట్లు, షరబత్, ఇతర పలసాయాలని ఇచ్చే పండ్ల మొక్కలను పెంచుకునేందుకు ఐ టి డి ఏ తరఫున తరఫున 100% సబ్సిడీతో మొక్కల సరఫరా ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే నీటి వసతి కోసం బోరు బావులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు సవరం నాగ ముని పాల్గొని ఐటిడిఏ ప్రోగ్రాం ఆఫీసర్ రవీంద్రనాథ్ రెడ్డిని సన్మానించారు. గ్రామస్తులు పాములేటి ,రవి పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతు గర్జన ర్యాలీ ని జయప్రదం చేయండి. కర్నూలు



నవంబర్ 6 విభారె న్యూస్. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు ,కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాబురావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ మూర్తి అధ్వర్యంలో నంబర్ 7 తేది న కర్నూలు జిల్లాలో రాజ్ విహార్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే రైతు గర్జన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు పీసీసీ ప్రెసిడెంట్ రుద్రరాజు,సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరా రెడ్డి, మాజీ కేంద్ర మంత్రివర్యులు చింతా మోహన్,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్వలి ఈ ర్యాలీలో పాల్గొనదరు కావున కోడుమూరు నియోజక వర్గం సి. బెలగల్,గూడూరు,కోడుమూరు,కర్నూలు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు, రైతులు , అధిక సంఖ్య లో తరలి వచ్చి ,,రైతు గర్జన ర్యాలీ ని జయప్రదం చేయాలని కోడుమూరు నియజకవర్గ కోఆర్డినేటర్ రియాజుద్దీన్ తెలిపారు.

## కాలవలో గుర్తుతెలియని యువకుడు మృతి

కదిరినవంబర్ 6 ఆంధ్ర రేఖ ప్రతినిధి మదనపల్లి రోడ్డు రామిరెడ్డి కాలనీవెనకాలఅహలెఅజీజ్ మసీదుపక్కనకాలవలో గుర్తుతెలియని యువకుడు మృతి కదిరి టౌన్ ఎస్సై బాబ్జాన్ సార్ పోలీస్ వారి సహకారంతో అభిజ్ఞ ఫౌండేషన్ సభ్యులకు ఫోన్ చేయగా చనిపోయిన యువకుడిని అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. మానవసేవే మాధవసేవ అభిజ్ఞ ఫౌండేషన్ సభ్యులుఅలీనవీన్ అన్న మరియు స్థానికులు సహాయం అందించినారు



## పార్వేట మండపాన్ని ఎవరి అనుమతితో తొలగించారు

**భానుప్రకాష్ రెడ్డి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి**

తిరువతి,ప్రాచీన కట్టడాలను, పురాతన సంపదను మనం కాపాడుకోవాలి. తిరుమల కొండపై ప్రాచీన కట్టడాలు అనేకం ఉన్నాయి. ప్రాచీన కాలంలో ఎంతో మంది రాజులు తిరుమల కొండ౼పై అనే కట్టడాలు నిర్మించారు. అలాంటిదే విజయనగరం ని౼మ్రాధీశులు నిర్మించిన మండ౼పవే పార్వేట మండపం. అది దాదావు 500 సంవత్సరాల కాలం నాటి అతి పురాతన కట్టడం. దానిని జీర్ణోద్ధరణ పేరుతో తొలగించారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్ర కాష్ రెడ్డి అన్నారు. సోమవారం అయన మీడియాతో మాట్లాడా రు. పార్వేట మండపాన్ని ఎవరి అనుమతితో తొలగించారు. ఒక వేళ పాలకమండలిలో నిర్ణయం తీసుకొని ఉంటే ఏ తేదీలో నిర్ణయం తీసుకొన్నారో టిటిడి ఇఓ సమాధానం చెప్పాలి. సెక్షన్ 30 ఆఫ్ ప్రిన్సిపాల్ యాక్ట్ ప్రకారం ప్రాచీన కట్టడాలు తొలగిస్తే మూడు సంవత్సరాల పాటు శిక్ష పడుతుంది. ఆర్కియాలజీ వారు గతంలో 2011 సంవత్సరం 1000 కాళ్ళ మండపం తొలగింపు పై కూడా నోటీసులు జారీ చేసిం ది. రాష్ట్ర ఆర్కియాలజీ అనుమతి లేకుండా ఎలాంటి పురాతన కట్టడాలను తోలగించరాదని తెలిపారు.టిటిడి తెలిపిన విధంగా 1958 సెక్షన్ 6 /253 క్రింద ఎలాంటి అనుమతులు అవసరం లేదని తెలుపుతున్నారు. కానీ ఆ సెక్షన్ సారాంశం ప్రకారం అది 100 సంవత్సరాలలోపు ఉన్న కట్టడానికి మాత్రమే వర్తిస్తుంది. టిటిడి ఇఓ కి నేను సవాల్ విసురుతున్నానని అన్నారు.

### నాలుగు లైన్ల రహదారిని ప్రారంభించిన ఆర్థిక శాఖ మంత్రి

బేతంచర్ల,బేతంచర్ల పట్టణం నుండి డోన్ వైపు 3.4 కిలోమీటర్ల మేర 8.20 కోట్లు రూపాయలతో వేసినా నాలుగు లైన్ల రహదారిని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి సోమవారం నాడు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేతంచర్ల మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిందని నిత్యం వాహనాల రధితో ఉంటుందని దీని అధిగమించడానికి నాలుగు లైన్ల రహదారిని ఏర్పాటు చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ పోచ బ్రహ్మానందరెడ్డి, జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, వైసీపీ నాయకులు బాబు రెడ్డి పిట్టల జాకీర్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

### శేషారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి బుగ్గన

బేతంచెర్ల, బేతంచర్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ సర్కిల్లో ఏర్పాటు చేసిన బిపి శేషారెడ్డి విగ్రహాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, బేతంచర్ల పెద్దాయన తనయుడు సంజీవరెడ్డి, ఎం.పీ పోచ బ్రహ్మానంద రెడ్డి సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేతంచర్ల మండలానికి ముందు చూపుతోనే విద్య వైద్యం తాగునీటి సౌకర్యాన్ని కల్పించిన ఘనత బీపీ శేషారెడ్డిదని ఆయన కొనియా డారు. మండలానికి కావలసిన అన్ని సౌకర్యాలను కల్పించి విద్యాదాత౼గా నిలిచారని ఆయన మా తాతగారు కావడం గర్వకారణంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు బాబు రెడ్డి, చంద్రారెడ్డి, దస్తగిరి, పిట్టల జాకీర్, అధికారులు పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డి వర్సెస్ పురందరేశ్వరీ



ఒంగోలు, నవంబర్ 5, ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. టీడీపీ జనసేన పొత్తు ఖాయమైంది. జగన్ లక్ష్యంగా ఆ రెండు పార్టీలు ఒక్కటిగా వ్యవహరిస్తున్నాయి. బీజేపీ వైఖరి పైన స్పష్టత రావాల్సి ఉంది. కానీ, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి టీడీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత సాయిరెడ్డి వర్సస్ పురందేశ్వరి మధ్య పొలిటికల్ వార్ పతాక స్థాయికి చేరింది. పురందేశ్వరి అవినీతి గురించి ప్రస్తావిస్తూ సాయిరెడ్డి సీబీఐ విచారణకు డిమాండ్ చేసారు. పురందేశ్వరి వర్సస్ సాయిరెడ్డి మధ్య పొలిటికల్ వార్ కొనసాగుతోంది. సాయిరెడ్డి పైన లిక్కర్ వ్యాపారానికి సంబంధించి పురందేశ్వరి ఆరోపణలు చేసారు. వీటి పైన సాయిరెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. దీనికి సంబంధించి సాయిరెడ్డి చేసిన ట్వీట్లు వైరల్ అయ్యాయి. అందులో సాయిరెడ్డి.. ఏపీలో మద్యం స్కాం అంటూ ఆరోపణలు చేసి, మీరు, మీ కుటుంబసభ్యులు మద్యం సిండికేట్ బ్రోకర్లతో మీ భర్త వెంకటేశ్వరరావు గారు, మీ కుమారుడు హితేష్, గీతం భరత్ బేరాలాడి ముడుపులు తీసుకున్నది నిజం కాదా.పురందేశ్వరిపై ఆరోపణలు:దీనికి కొనసాగింపుగా..ఎయిర్ ఇండియా ఇండిపెండెంట్ డైరెక్టర్ గా కేంద్రంలో ఒక బాధ్యతయతమైన పదవిలో ఉండి ఆ విమానయాన సంస్థ అమ్మకం విషయంలో మీరు మధ్యవర్తంచేసి ఆ సంస్థ నుంచి ముడుపులు తీసుకున్నది వాస్తవం కాదా? మీ నిజాయితీని నిరూపించుకోవడానికి సిబిఐ విచారణకు సిద్ధమేనా? ఆ మేరకు కేంద్రానికి రాయగలరా?..అంటూ మరో ట్వీట్ లో ప్రశ్నించారు. బీజేపీలో చేరిన తర్వాతైనా ఆమెవల్ల ఒక్క ఓటు అయినా అదనంగా పార్టీకి వచ్చిందా అంటే...ఇంకా పార్టీ ఓట్లను టీడీపీకి మళ్లించారనే చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పురందేశ్వరి పదవుల కోసం బీజేపీలోచేరి ఆ పార్టీని టీడీపీకి తాకట్టు పెట్టడానికి పనిచేస్తున్నారే కానీ ఆమెకు తన పార్టీపై ప్రేమ, అభిమానం లేవు. మొదట టీడీపీ..తర్వాత ఎన్టీఆర్ టీడీపీ, తర్వాత బీజేపీ, మళ్లీ కాంగ్రెస్...మళ్లీ బీజేపీ...ఇలా వరుసగా నాలుగుసార్లు పార్టీలు మారిన చరిత్ర పురందేశ్వరిది...అంటూ సాయిరెడ్డి వరుస ట్వీట్లు చేసారు. కాంగ్రెస్ కు మద్దతిచ్చే టీడీపీకి మీ మద్దతా ఈ సమయంలో సాయిరెడ్డి మరో ట్వీట్ లో.. అమ్మా పురందేశ్వరి గారూ...తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మీ మరిది గారి టీడీపీ బహిరంగంగా మద్దతు ఇవ్వటాన్ని భరించలేక అక్కడ బీసీ నాయకుడు తన పదవికి రాజీనామా చేశాడు. కాంగ్రెస్‌కు నేరుగా మద్దతు పలుకుతున్న టీడీపీకి మీరు ఏపీలో నేరుగా మద్దతు పలుకుతున్నారంటే... మీది కుటుంబ రాజకీయమా? కుల రాజకీయమా? కుటిల రాజకీయమా? లేక బీజేపీని వెన్నుపోటుపొడిచే మీ రాజకీయమా?..అని ప్రశ్నించారు. దీంతో, ఈ ఇద్దరి మధ్య పొలిటికల్ వార్ ఎటువంటి మలుపులు తీసుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది.

# ఏపీలో కొత్త జిల్లాలకు పడని ఆమోద ముద్ర

విజయవాడ, నవంబర్ 6,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మళ్లీ జిల్లాలను పునర్వ్యవస్థీకరించే ఆలోచన చేస్తోందన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ దాదాపుగా చివరి స్థాయిలో ఉందని కూడా అనధికారికంగా సమాచారం లీక్ చేశారు. కొత్త జిల్లాలకు కేంద్రం కోడ్‌లు ఇచ్చింది కానీ.. ఇప్పటి వరకూ రాష్ట్రపతి ఉత్తర్వులు పొందేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నించలేదు. కొత్త జిల్లాల ప్రాతిపదికగా జోన్లను ఏర్పాటు చేస్తూ రష్ట్రపతి ఉత్తర్వులు విడుదల చేయించుకుంటేనే గుర్తింపు ఉంటుంది. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలోనే ఈ జోనల్ వ్యవస్థకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ప్రస్తుతం జోన్ -1 కింద ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ ఉన్నాయి. జోన్ -2 లో ఉమ్మడి గోదావరి, క్రిష్ణా ఉండగా, జోన్ -3లో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు ఉన్నాయి. అదే విధంగా జోన్ -4 కింద చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం ఉన్నాయి. తాజాగా రెండు జోన్లను అదనంగా పెంచటం వల్ల కొత్త జిల్లాలు జోనల్ వ్యవస్థలోకి వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రెండు మల్టీ జోన్లు ఉన్నాయి. ఒక జోన్ కింద ఉమ్మడి ఆరు జిల్లాలు, మరో జోన్ కింద ఉమ్మడి ఏడు జిల్లాలు ఉన్నాయి. వీటికి అదనంగా మరో రెండు మల్టీ జోన్లు రానున్నాయి. దీని వలన ప్రాంతీయ కార్యాలయాలు అదనంగా వస్తాయి. స్థానిక, జోన్ల పెంపు పై కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను రాష్ట్రపతి ఆమోదించాల్సి ఉంది. జిల్లాలు ఏర్పాటు చేసి ఇంత కాలమైనా జోన్ల పై నిర్ణయం తీసుకోకపోవడం వెనుక జిల్లాల పునర్ వ్యవస్థీకరణ ఆలోచనలు ఉన్నాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కానీ ఎవరూ మాట్లాడటం లేదు. కొంత సమాచారం లీక్ చేయడం ద్వారా ప్రజల స్పందన తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు విషయంలో ప్రజల నుంచి వచ్చిన స్పందన తాము అనుకున్నట్లుగా లేదని.. ప్రభుత్వ వర్గాలు అంచనా వేశాయని అంటున్నాయి. అందుకే ప్రజాభిప్రాయానికి తగ్గట్లుగా మార్పు చేర్పులు చేయాలనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. పార్లమెంట్ స్థానానికి ఓ జిల్లా చొప్పున ఇరవై ఐదు జిల్లాలను ఏర్పాటు చేస్తామని వైసీపీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. కానీ ఇరవై ఆరు ఏర్పాటు చేశారు. ప్రస్తుతమున్న 26 జిల్లాల సంఖ్యను పార్లమెంటు స్థానాలకు సమానంగా 25కు తగ్గించాలని అనుకుంటున్నారని చెబుతున్నారు. పనిలో పనిగా ఎన్నికల ప్రయోజనాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. అన్నమయ్య జిల్లా ఏర్పాటు వల్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న కడప జిల్లా చేజారిపోతుందన్న అభిప్రాయం అక్కడి నాయకుల్లో వ్యక్తమవుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్నమయ్య జిల్లా ఏర్పాటును రద్దు చేసి పాత కడప జిల్లాను పునరుద్ధరించాలని వారు కోరుతున్నారు. కడప జిల్లాను అలానే ఉంచి, మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి నియోజక వర్గాలను చిత్తూరు జిల్లాలో కలపాలని భావిస్తున్నట్లు తెలిసింది. కోడూరు అసెంబ్లీ నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలిపే అవకాశం ఉందని సమాచారం. అయితే ఇలాంటి ప్రతిపాదనేదీ లేదని.. రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి చెబుతున్నాయి. అన్నమయ్య జిల్లా కేంద్రంగా .. రాయచోటి ఉంటుందని ఆయన చెబుతున్నారు. అనంతపురం జిల్లాను తిరిగి పూర్వస్థాయికి తీసుకురావాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. సత్యసాయి జిల్లాను రద్దు చేసే అవకాశం ఉందని సమాచారం.

పాలనపరంగా వీలుకాకపోవడంతో పాటు, విభజన తరువాత మారిన రాజకీయ పరిస్థితులు కూడా దీనికి కారణమని చెబుతున్నారు.గిరిజన ప్రాంతాలతో ఏర్పాటైన పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాటు నుండి కూడా ప్రభుత్వం వెనక్కి తగ్గనుందని చెబుతున్నారు. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలోని గిరిజన ప్రాంతాలతో ఈ జిల్లాను ఏర్పాటు చేశారు. చిన్న జిల్లా కావడం, పాలనాపరంగా అసౌకర్యంగా ఉండటం వంటి కారణాలతో పార్వతీపురం మన్యం జిల్లాను రద్దు చేసి.. పోలవరం కేంద్రంగా కొత్తగా మరో గిరిజన జిల్లాను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ ప్రతిపాదనకు గ్రీన్‌సిగల్ ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటి వరకు పోలవరం ప్రాంతం ఏలూరు జిల్లా పరిధిలో ఉండగా, మరో గిరిజన ప్రాంతమైన రంపచోడవరం నియోజకవర్గం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉంది. ఆయా ప్రాంత గిరిజనులు ప్రస్తుతం జిల్లా కేంద్రమైన పాడేరుకు కార్యాలయ పనుల కోసం రావాలంటే కనీసం 200 కిలో మీటర్లకు పైగా ప్రయాణించాల్సి రావడం కష్టమవుతోంది. తెలుగుదేశం పార్టీ ఇప్పటికే తాము అధికారంలోకి వస్తే.. జిల్లాలను పూర్తిగా పునర్ వ్యవస్థీకరిస్తామని ప్రకటించింది. తామే ఆ పని ముందు చేయాలని ప్రభుత్వ పెద్దలు నిర్ణయించుకున్నట్లుగా చెబుతున్నారు. నిజంగానే చేస్తారా ఎన్నికలకు ముందు మళ్లీ రిస్క్ ఎందుకు అనుకుంటారా అన్నది వేచి చూడాల్సి ఉంది.

# కాటసాని రామిరెడ్డికి హ్యాండేనా

కర్నూలు, నవంబర్ 6, ఉమ్మడి కర్నూలు జిల్లా బనగానపల్లె నియోజకవర్గంగా 2008లో పురుడు పోసుకుంది. ఈ సెగ్మెంట్‌లో ఇటీవలి కాలంలో ప్రభుత్వం ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం మొత్తం 2,38,803 మంది ఓటర్లున్నారు. భవిష్యత్లో వీటి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అందులో పురుషులు 1,17,924 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,20,847 మంది ఉన్నారు. ఓవరాల్‌గా 3,077 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ఈ నియోజకవర్గం పరిధిలో బనగానపల్లె, కొలిమిగుండ్ల, అవుకు, కొయిలకుంట్ల, సంజమాల మండలాలున్నాయి. 2009లో నియోజకవర్గంలో మొదటి జరిగిన ఎన్నికల్లో ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా చల్లా రామకృష్ణా రెడ్డి, టీడీపీ అభ్యర్థిగా ఎర్రబోతుల వెంకటరెడ్డి బరిలో నిలిచారు. అయితే సిట్టింగ్ ఎమ్మెల్యేకు 55,438 ఓట్లు రాగా ప్రత్యర్థి అభ్యర్థి చల్లాకు 41,752 ఓట్లు, టీడీపీ అభ్యర్థి ఎర్రబోతులకు 39,611 ఓట్లు వచ్చాయి. మొత్తంగా కాటసాని రామిరెడ్డి ప్రత్యర్థులపై 13, 686 ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014 ఎన్నికల్లో టీడీపీ తరపున బీసీ జనార్ధన్ రెడ్డి, వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే పోటీ పడ్డారు.టీడీపీ అభ్యర్థి బీసీకి 95,727 ఓట్లు రాగా, కాటసానికి 78,386 ఓట్లు వచ్చాయి. దీంతో టీడీపీ అభ్యర్థి బీసీ ప్రత్యర్థి కాటసానిపై 17,341 ఓట్లతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే కాటసాని, టీడీపీ అభ్యర్థిగా బీసీ జనార్ధన్ రెడ్డిలు పోటీ పడ్డారు. సిట్టింగ్ ఎమ్మెల్యేకు 99,998 ఓట్లు రాగా, టీడీపీ అభ్యర్థి బీసీకి 86,614 ఓట్లు వచ్చాయి. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే కాటసాని ప్రత్యర్థి అభ్యర్థి బీసీపై 13,384 ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ సారి ఓటర్ల సంఖ్య కూడా పెరిగింది. రానున్న 2024లో జరిగే ఎన్నికల్లో వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే కాటసాని, టీడీపీ తరపున బీసీ జనార్ధన్ రెడ్డి మరోసారి పోటీ పడనున్నారు.నియోజకవర్గంలో ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసింది. నంద్యాల జిల్లాలో డోన్ నియోజకవర్గం తర్వాత వంద పడకల ఆస్పత్రిని నిర్మించారు. కొలిమిగుండ్లలో భారీ ఖర్చు చేసి సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అలాగే కుందూనది వెడల్పు పనులు చేపట్టారు. అలాగే ప్రభుత్వ పరంగా పలు సంక్షేమ పథకాలతో అనేక మంది లబ్ధి పొందారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే రానున్న ఎన్నికల్లో వైసీపీకి మరోసారి పట్టం కట్టాలని ప్రచారం చేస్తున్నారు. జగనన్న సురక్ష, గడపగడపకు వైసీపీతో పాటు ఇతర కార్యక్రమాలతో ప్రజలకు చేరువౌతున్నారు. అదే క్రమంలో టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సెంటిమెంట్‌తో ముందుకెళ్లున్నారు. ఈసారి టీడీపీకి పట్టం కట్టాలని ప్రచారం చేస్తున్నారు.

చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో పరిస్థితులు చాలా వరకు మారిపోయాయని, టీడీపీ గ్రాఫ్ పెరిగిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర, చంద్రబాబు పర్యటనలతో పాటు సిట్టింగ్ ఎమ్మెల్యే అనధికార పీఏ తీరు బీసీకి ప్లస్ పాయింట్‌గా మారిందని నియోజకవర్గ నాయకులు చర్చించుకుంటున్నారుఇక 2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరిన మరో మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారథి రెడ్డికి పార్టీలో సముచిత స్థానం లేకపోవడంతో కొంత కాలం పాటు స్థబ్దుగా ఉంటూ వస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ఆయన పార్టీ మారే యోచనలో ఉన్నట్లు వార్తలు విన్పిస్తున్నా అందులో వాస్తవం లేదని ఆయన అనుచరులు కొట్టిపారేస్తున్నారు. అయితే ఈయన సిట్టింగ్ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి సపోర్టు చేస్తారా ? లేక ఏ పార్టీలోకి వెళ్లకుండా మౌనంగా ఉంటారా ? అనే విషయంపై స్పష్టత లేదు. ఏదేమైనా రానున్న ఎన్నికలు పోటా పోటీగా సాగే అవకాశం ఉందని, ఎవరు గెలిచినా అతి తక్కువ మెజారిటీతో గెలుపొందే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

# ఏపీలో సబ్సిడిపై ఆనియన్

కర్నూలు, నవంబర్ 6, కర్నూలు జిల్లాలో ఉల్లి ధరలు భగభగ మండుతూనే ఉన్నాయి. వినియోగదారులు కొనలేని పరిస్థితి నెలకొంది. రైతులకు కాస్త ఊరట లభిస్తున్నప్పటికీ దిగుబడి విషయంలో ఘోరమైన దెబ్బ తగిలింది. తీవ్ర వర్షాభావం కారణంగా వర్షాలు లేక పూర్తిగా దిగుబడి తగ్గిపోయిన పరిస్థితి ఉంది. ఉల్లి దిగుబడి తగ్గడంతో ధరలు పెరిగాయని చెప్తున్నారు.తెలుగు రాష్ట్రాలలోనే ఉల్లి పంటను అత్యధికంగా పండించేది ఉమ్మడి కర్నూలు జిల్లా రైతులే. కర్నూలు జిల్లాలోని కర్నూలు రూరల్ కోడుమూరు గూడూరు బెలగల్ ఎమ్మిగనూరు గోనెగండ్ల డోన్ ప్యాపిలి తదితర ప్రాంతాలలో ఉల్లి పంటను అత్యధికంగా పండిస్తారు. ఈసారి వర్షాలు లేకపోవడంతో దిగుబడి గణనీయంగా తగ్గింది. అయినప్పటికీ రోజుకు 5000 క్వింటాలకు పైగా ఉల్లి కర్నూలు మార్కెట్ కు తరలి వస్తుంది. నాణ్యమైన ఉల్లి ధర క్వింటాల్ 5 వేల రూపాయల వరకు పలుకుతుంది. గతంలో ఇంత ధరలు ఎప్పుడూ లేవని చెప్తున్నారు. ఉల్లి అత్యధికంగా మార్కెట్ కు వస్తుండడంతో ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇతర జిల్లాలలోని రైతు బజార్లలో సబ్సిడీపై విక్రయించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే కర్నూలు మార్కెట్ లోని ఉల్లిని అధికారులు కొనుగోలు చేసి ఒంగోలు నెల్లూరు లాంటి జిల్లాలకు ఎగుమతి చేసి సరఫరా చేస్తున్నారు.సప్లై తగ్గిపోవడం కారణంగానే ఉల్లి ధరలు పెరగడానికి కారణం అని వ్యాపారులు అంటున్నారు. గుజరాత్ మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో కొంతమేర వర్షాలు కురవడంతో అక్కడ దిగుబడి పెరిగినట్లు చెప్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఇతర ప్రాంతాలలోని ఇతర దేశాలలోని ఉల్లిని దిగుమతి చేసి ధరలను అదుపులో ఉంచాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా కర్నూలులో కొనుగోలు చేసి ఇతర జిల్లాలో సబ్సిడీపై పంపిణీ చేసేయాలని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం దిగుమతి చేసిన ఉల్లి జిల్లాలకు తరలివస్తే ధరలు అదుపులోకి రావచ్చని భావిస్తున్నారు.దీనికి తోడు మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాలలో పండిన ఉల్లి మార్కెట్లలోకి వస్తే ధరలు కంట్రోల్ అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ధరలు దీర్ఘకాలంగా కొనసాగడానికి అవకాశం లేదని త్వరలోనే కంట్రోల్ లోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. మొత్తం మీద పెరిగిన ఉల్లి ధరలు సామాన్యుడి కంటిలో నీటిని తెప్పిస్తున్నాయి. సాధ్యమైనంత త్వరలో ధరలు కంట్రోల్లో ఉంటాయని అధికారులు అంటున్నారు.

# మ్యానిఫెస్టోపై చర్చ

విజయవాడ, నవంబర్ 6,ఏపీలో టీడీపీ - జనసేన పొత్తు ప్రకటన తర్వాత రెండు పార్టీలు ఉమ్మడి కార్యాచరణ దిశగా ముందుకు కదులుతున్నాయి. ఇప్పటికే రెండు పార్టీల నుంచి ఉమ్మడి కమిటీల నియామకం జరుగగా, వైసీపీని గద్దె దించడమే లక్ష్యంగా ముందుకెళ్తామని రెండు పార్టీలు ప్రకటించాయి.అయితే రాజమండ్రిలో మొదటిసారి సమావేశమైన ఉమ్మడి ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశంలో ముందుగా రెండు పార్టీలు క్షేత్ర స్థాయిలో కలవడంపై ఫోకస్ పెట్టాయి.క్షేత్ర స్థాయిలో రెండు పార్టీల కేడర్ మధ్య ఎలాంటి విభేదాలు రాకుండా చర్యలు చేపట్టారు. దీంతో పాటు ఉమ్మడి జిల్లాల వారీగా సమన్వయ సమావేశాలు కూడా పూర్తయ్యాయి. అన్ని జిల్లాల్లో టీడీపీ-జనసేన కలిసి సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకున్నాయి. చిన్నచిన్న విభేదాలు వచ్చినప్పటికీ వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగాలని రెండు పార్టీలు నిర్ణయించాయి. ఇలా రెండు పార్టీల మధ్య పూర్తి స్థాయిలో అవగాహన వచ్చిన తర్వాత ప్రభుత్వంపై ఆందోళనలకు కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించాయి. అయితే ఉమ్మడి కార్యాచరణ ఎలా ఉండాలి...?ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలనే దానిపై చర్చించేందుకు రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించా లని నిర్ణయించాయి. దీనికంటే ముందుగానే ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేయాలని కూడా రెండు పార్టీలు ప్లాన్ చేస్తున్నాయి.కానీ కొన్ని కారణాల వల్ల రెండు కార్యక్ర౼మాలు వాయిదా పడగా, నవంబర్ 1న విడుదల చేయాలని భావించినా.. ఉమ్మడి మేనిఫెస్టో, నవంబర్ 3వ తేదీన నిర్వహించాలనుకున్న ఉమ్మడి విస్తృత స్థాయి సమావేశం కూడా వాయిదా పడ్డాయి. అయితే చంద్రబాబు జైలు నుంచి బయటకు రావడం, వైద్య పరీక్షల కోసం హైదరాబాద్‌కు వెళ్లారు. మరోవైపు ఇటలీ నుంచి తిరిగొచ్చిన పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో చంద్రబాబు నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. దీంతో కేవలం పరామర్శ మాత్రమే కాకుండా రాజకీయపరమైన చర్చ కూడా జరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సూపర్ సిక్స్ లో కీలక వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చారు. తోడు మరో నాలుగు ప్రతిపాదనలు జనసేన తరపున ఇచ్చారు. ఉమ్మడి మేనిఫెస్టోవిడుదలతర్వాతప్రజల్లోకివెళ్తామని ఇద్దరు నేతలు ప్రకటించారు. ఉమ్మడి మేనిఫెస్టోపై చంద్రబాబుతో పవన్ చర్చించినట్లు సమాచారం. తాజాగా చంద్రబాబుతో భేటీతో ఉమ్మడి మేనిఫెస్టో తో పాటు ఉమ్మడి కార్యాచరణ ఎలా ఉండాలనే దానిపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

# కర్నూలులో మళ్లీ వలసలు

కర్నూలు, నవంబర్ 6,కర్నూలు జిల్లాల్లో వలసలు మొదలయ్యాయి. ప్రతి ఏడాదీ లాగే ఈ ఏడాది కూడా వర్షాలు పడకపోవడంతో ఇళ్లు, వాకిలి వదిలి.. తట్ట, బుట్టలతో అన్నదాతలు, వ్యవసాయ కూలీలు వలసబాట పట్టారు. ఉన్న ఊరిలో పనులు దొరక్క...పొట్టనింపుకునేందుకు పక్క రాష్ట్రాలకు పయణమయ్యారు. ముసలి వాళ్లను ఇంటి వద్ద వదిలిపెట్టి.. కష్టాన్ని నమ్ముకుని గడపదాటుతున్నారు. తమ వారికి దూరంగా ఉంటూ ప్రతిరోజూ కూలిపనులకు వెళ్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 30 వేల మంది వలసెళ్లిపోయారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో 10.29 లక్షల ఎకరాల్లో పత్తి, మిరప, మొక్కజొన్న, ఉల్లి, వేరుశనగ, కంది, వరి తదితర పంటలను సాగు చేశారు. సరాసరిన ఒక్క ఎకరాకు రూ.50వేల నుంచి రూ. లక్ష ఖర్చు చేశారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో వర్షాలు కురవకపో వడంతో దాదాపు 70 శాతం పంటలు దెబ్బతిన్నాయి. ఈ మూడు నెలల కాలంలో 65 శాతం లోటు వర్ష పాతం ఏర్పడింది. నైరుతి రుతపవనాల నిష్క్రమణతో పంటలపైనా అన్నదాతలు ఆశలు వదులుకున్నారు. తెలంగాణలోని రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో పత్తి విడిపించేందుకు కోసిగి, ఎమ్మిగనూరు, నందవరం, హోళగుంద, పెద్దకడబూరు మండలాల నుంచి గ్రామాలకు గ్రామాలు తరలిపోయాయి. ఒక్క కోసిగి మండలం లోనే 20 వేల మంది వలస వెళ్లారు. ఎమ్మిగనూరు మండలంలోని కడివెళ్ల, కలగట్ల, సొగనూరు, కంగనాతి, కోటగల్లు, దేవిబెట్ట, దైవందిన్నె, ,, పంటలు దెబ్బతిన్నాయి. దీంతో కనకవీడు, నందవరం, మాచాపురం, పులిచింత, పొనకలదిన్నె, సామలగూడూరు, మిట్టసోమాపురం గ్రామాల నుంచి ఇప్పటి వరకూ నాలుగు వేల మంది గుంటూరులో మిరప పనులకు, తెలంగాణలోని శాంతి నగర్, రంగారెడ్డి, సంగారెడ్డి ప్రాంతాల్లో పత్తి విడిపిం చేందుకు వెళ్లారు. హోళగుంద మండలంలోని గజ హళ్లి, వందవాగలి, నెరణికి, హోళగుంద, హెబ్బటం గ్రామాల నుంచి వెయ్యి మంది బెంగళూరు, హైద్రాబాద్‌కు వలస వెళ్లారు.

## దళితవాడలో నీటి సమస్యపై చిన్నచూపు చూస్తున్న పంచాయతీ సెక్రటరిని సస్పెండ్ చేయాలి అని స్పందనలో అర్జీ



పెద్దకడబూరు నవంబరు 06 ( విభారె న్యూస్ ) పెద్దకడూరు మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది గతంలో ఈ విషయాన్ని పంచాయతీ సెక్రటరీ సచివాలయం 2 కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది సమస్య ఎస్సీ కాలనీవాసులకు సంబంధించినది అయినందుకు చిన్నచూపు చూస్తూ ఇప్పటివరకు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారు ఈ మధ్యకాలంలో తాగునీటి విషయమై కాలనీలోని స్త్రీలు గొడవలు కూడా పడ్డారు ఆయనప్పటికీ అధికారులు స్పందించడం లేదు అంటే ఎస్సీ కాలనీ పై వాళ్ళకి ఎంత చిన్నచూపు ఈ విషయాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు ఇప్పటికైనా పై అధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరించి కాలనీ ప్రజలకు నీటి సమస్యను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు ఈ విషయంలో పై అధికారులు కూడా నిర్లక్ష్యం వహిస్తే కాలనీవాసులందరూ కాళీ బిందెలతో ఎమ్మార్వో ఆఫీస్ లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు యువకులు పాల్గొన్నారు

## అర్హులైన యువకులందరూ ఓటరు నమోదు చేసుకోండి





పెద్దకడుబూరు నవంబరు 06 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలోని కంబదహాలు, కంబళలదిన్నె, జాలవాడిలలో ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపును అకస్మికంగా తనిఖీ చేశారు. ఓటరు వెరిఫికేషన్ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశం చారు. అర్హులైన యువతీ యువకులందరూ కొత్తగా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్వో రమా పిలుపుని చ్చారు. ఓటర్ జాబితా వెరిఫికేషన్ ను పరిశీలించిన తాసిల్దారు వీరేంద్ర గౌడు ఓటరు నమోదు ప్రత్యేకక్యాంపులో భాగంగా దొడ్డిమేకల గ్రామం ప్రాథమిక పాఠ శాలలో జరుగుతున్న ఓటరు జాబిత వెరిఫికేషన్ ప్రతిఇంటికి వెళ్లి ఓటరు జాబితాలో పేర్లు చదివి వినిపించా లని బీఎల్వోలు అల్లప్ప, మహబూబ్ బాషా లకు సూచనలు ఇచ్చారు. ఇందులో ఆర్ ఎస్ఐ మహేష్ క్లస్టర్ ఇంచార్జీ, బూత్ ఇంచార్జీలు లక్ష్మీ కాంత్ రెడ్డి, నరసన్న తదితరులు వాలింటర్స్ పాల్గోన్నారు

### 8వ తేదీన జరిగే బంద్ కు మద్దతు. ఏఐవైఎల్ రాష్ట్ర కార్యదర్శి రాజునాయుడు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 06-కడప ఉక్కు పరిశ్రమను ప్రారంభించాలని , విశాఖ స్టీల్ ప్లాంటు పరిశ్రమను ప్రైవేటీకరణను ఆపాలని కోరుతూ నవంబర్ 8వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి , యువజన సంఘాలు తలపెట్టిన కేజీ టు పీజీ బంద్ కుఆలిండియా యూత్ లీగ్ , ఆలిండియా స్టూడెంట్స్ బ్లాక్ , రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ సంఘాల నేతలు మద్దతు తెలిపారు. సోమవారం నాడు స్థానిక ఆర్వీఎఫ్ కార్యాలయంలో విద్యార్థి నేతలు ,యువజన నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఆలిండియాయూత్ లీగ్ రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు ,ఆలిండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షుడు తెలుగు మహేష్ , ఆర్వీఎఫ్ కార్యదర్శి రాజేంద్ర మాట్లాడుతూ నవంబర్ 8వ తేదీన జరిగే బందుకు ప్రభుత్వ, ప్రైవేట్ , కార్పోరేట్ విద్యాసంస్థలు సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలోనేతలు , విద్యార్థులు , యువకులు పాల్గొన్నారు.



# కల్లుకుంటలో 175/బి గా భూమిని భూమిలేని దళిత రైతులకు ఇవ్వాలనిసిపిఐ డిమాండ్





పెద్దకడుబూరు నవంబర్ 06 ( విభారె న్యూస్) పెద్దకడుబూరు మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో కర్నూలు జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ పెద్ద కడుబూరు మండలం కల్లుకుంట గ్రామంలో సర్వేనెంబర్ 175/బి సర్వే నెంబర్ ఏ డబ్ల్యూ భూమి కలదు ఈ భూమి ప్రభుత్వ భూమి ఈ భూమిపై ఎన్నోసార్లు ఉద్యమం చేపట్టిన తర్వాత ఈ భూమి తాసిల్దార్ ఆఫీస్ లో రెడ్ మార్కు కూడా ఉంది ఈ భూమిని అక్రమంగా కొత్త కురువ రమేష్ కొత్తకురువ నరసప్ప వీళ్ళు అక్రమంగా సాగు చేస్తున్నారు భూములు ఉన్నవాళ్లకే ప్రభుత్వ భూమి ఉంటే చాలామంది దళితులు భూము లేక ఇబ్బందులు పడుతున్నారు వారన్నారు వెంటనే ఈ భూమిపై జిల్లా కలెక్టర్ గారు స్పందించి భూమిలేని దళితులకు ఇవ్వాలని సిపిఐ పార్టీగా డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రం జాయింట్ కలెక్టర్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎఐవైయఫ్ జాఫర్ పటేల్ తిక్కన డోల హనుమంతు రెక్కల గిడ్డయ్య వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఎస్పీ తో మాట్లాడాలని అనుకున్న వారు 9154987020పోన్ చేయవచ్చు

## పోలీసు స్పందనకు 103 ఫిర్యాదులు జిల్లా ఎస్పీ. కె.రఘువీర్ రెడ్డి.



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 06-నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి 103 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ గారు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. నంద్యాల జిల్లా ప్రజలకు పోలీస్ స్పందన ఫిర్యాదుల గురించి సమాచారం తెలుసుకోవడానికి ,మరియు సెంట్రల్ కంప్లైంట్ సెల్ సీ సీ సీ గురించిన సమాచారం తెలుసుకొనుటకు శాంతిభద్రతలకు సంబంధించిన విషయాల కొరకు గాని,నంద్యాల జిల్లా ఎస్పీ గారితో మాట్లాడాలి అనుకున్న ఫిర్యాదుదారులు 9154987020 నంబర్ కు ఫోన్ చేసి గాని లేదా మీ యొక్క సమస్యలకు సంబంధించిన ధ్రువపత్రమును వాట్సాప్ ద్వారా గాని తెలియజేయవచ్చునని అన్నారు .దూర ప్రాంతాలనుండి వచ్చువారు వ్యయప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయానికి రాకుండా ఈ సదుపాయం ఉపయోగించుకోవాలని మీ యొక్క సమస్యలకు సంబంధించిన ధ్రువపత్రమును వాట్సాప్ ద్వారా గాని తెలియజేయాలని వాటిపై ప్రత్యక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ జి .వెంకట రాముడు , స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ జె.వి సంతోష్ ,నంద్యాల తాలూకా సిఐ దస్తగిరి బాబు , సీఐ సూర్యమౌళి పాల్గొన్నారు.

# చోరీల కేసులలో నిందితులు అరెస్టు

## జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 06- నంద్యాల జిల్లాలో వివిధ ప్రాంతాలలో గత కొద్ది నెలలుగా మోటార్ బైకులపై ప్రయాణించే జంటలపై దాడులు చేసి బంగారు ఆభరణాలు, నగదు దోచుకుంటున్న, 6 మంది నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 2.10లక్షల విలువైన బంగారు , వెండి ఆభరణాలు , ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి తెలిపారు. వీరందరూ పాణ్యం మండలం ఇందిరానగర్(చెంచు కాలనీ) చెందిన వారిని తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల మేరకు ఈ ఏడాది ఆగస్టు నెల 18వ తేదీ న షఫీ నా జాస్మిన్, ఆమె స్నేహితుడు అనిల్ కుమార్ అనే వ్యక్తి తమ్మ రాజుపల్లి నుండి సిమెంట్ నగర్ వెళ్లి తిరిగి ఘాట్ రోడ్లో పాణ్యంవైపు వస్తున్నారు. ఇంతలో గుర్తు తెలియని వ్యక్తులు ఒక్కసారిగా మారాణాయుధాలతో అడ్డగించారు. వారి వద్ద నుంచి 31 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ 5000 నగదు, రెండు సెల్ ఫోన్లు, రెండు చేతి గడియారం లు బలవంతంగా లాక్కున్నారు. దీంతో బాధితులు పాణ్యం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పాణ్యం మండలం ఇందిరానగర్ కు చెందిన చెంచు దాసరి వీరయ్య, చెంచు దాసరి రామకృష్ణ, చిగుర్ల గొలుసున్న, నిమ్మల వీరన్న, తోట రాజేష్, జయంపు సురేష్, అనే వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసే విచారించామన్నారు. వీరి వద్ద నుంచి 31 గ్రాముల బంగారం ఆభరణాలు, 150 గ్రాముల ఒక జత వెండి కాళ్ళ పట్టి , ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నా మన్నారు. వీటివిలువ మొత్తం రూ2.10 లక్షలు ఉంటుందని తెలిపారు.. ఈ కేసులోఇంకా చెంచుదాసరి గొలుసున్న, చెంచుదాసరి అశోక్, చెంచు దాసరి నరసింహ లపై కూడా కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కేసును చేదించడంలో కృషి చేసిన పాణ్యం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ అశోక్, గడివేముల ఎస్సై బిటి వెంకటసుబ్బయ్య లను జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు.

# అధిక ఫీజులను అరికట్టండి

### పిడియస్ యు జిల్లా అధ్యక్షులు ఎస్ .ఎమ్.డి.రఫీ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 06-నంద్యాల జిల్లాలో పదవ తరగతి పరీక్ష ఫీజును ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే అధికంగా వసూలు చేస్తున్నారని వాటి పై చర్యలు తీసుకోవాలని పిడియస్ యు జిల్లా అధ్యక్షులు .రఫీ డిమాండ్ చేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో డి ఆర్ ఓ పుల్లయ్య వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ జిల్లాలో ఫీజుల దోపిడీనే కాకుండా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల చెందిన యాజమాన్యాలు పరీక్ష ఫీజులు కూడా ఇలా విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుండి దోపిడీ చేయడం బాధాకరమన్నారు.పదవ తరగతి పరీక్ష ఫీజు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు 125 రూపాయలయితే కానీ రాయలసీమ జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యులు పదవ తరగతి పరీక్ష ఫీజును అధికంగా వసూలు చేస్తున్నారని విమర్శించారు. అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు . లేని పక్షంలో పిడిఎస్ యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నంద్యాల పట్టణ అధ్యక్షులు షైక్ షాహిద్, జిల్లా నాయకులు బాలాజీ, పట్టణ నాయకులు ఆనంద్, రంగా ,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో వేదం మూగ పోయింది



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 06-. మహానంది పుణ్య క్షేత్రంలో వేద పారాయణం మూగ పోయిందని మహానందీశ్వర క్షేత్ర పరిరక్షణ సమితి వారు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి స్పందనలో సోమవారం ఫిర్యాదు చేశారు. మహానంది శైవ క్షేత్రంలో వేద పారాయణం చేయడానికి నలుగురు వేద పండితులు ఉన్నప్పటికీ వేద పరాయణం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు దేవస్థానం నుండి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్న వేద ధర్మం పాటించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రముఖ క్షేత్రాలలో వేద పారాయణం చేయడం ఒక సనాతన ధర్మంగా వస్తున్నదని అటువంటి వేదాన్ని మహానంది క్షేత్రంలో పట్టించకపోవడం బాధాకరమని క్షేత్రానికి అంత మంచిది కాదని పేర్కొన్నారు. దేవస్థాన అధికారులు ధర్మకర్త మండలి సభ్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కారణమని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేద పారాయణం చేయాల్సి ఉండగా వేద పండితులు దేవస్థానానికి సంబంధించిన మిగతా పనులు చేసుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రతిరోజు వేద పారాయణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సనాతన హిందూ ధర్మానికి వేదమే ఆధారమని అటువంటి వేద పారాయణం నిర్వహించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పరిరక్షణ సమితి సభ్యులు పలువులు పాల్గొన్నారు.



# జనసేనలో చేరిన ఇరిగెల సోదరులు



పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన ఇరిగెల బ్రదర్స్

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 06 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ నియోజకవర్గ వైకాపా నాయకులు ఇరిగేల రాంపుల్లారెడ్డి, బ్రదర్స్ జనసేనాని పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ఇరిగెల బ్రదర్స్ కలిశారు. కండువా కప్పి పవన్ కళ్యాణ్ వారిని సాదరంగా ఆహ్వానించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి కృషి చేయాలని పవన్ కళ్యాణ్ వారికి సూచించారు. జనసేనలో చేరిన సందర్భంగా ఇరిగెల రాంపుల్లారెడ్డి మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జనసేన ను బలోపేతం చేసి మరింత ముందు తీసుకెళ్తామన్నారు. జన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, మా కార్యకర్తలతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి దిశా దశ నిర్ణయిస్తామన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190